హైనవఱకు హాస్యరసంబు హెచ్చింపక యుండుటమేలని తెలియవలెను గాంభీర్యము వహించి వాక్యము లుచ్చరించినచో నవి హాస్యవాక్యములుగ నుండవు. ఈ పాత్రాధికారులు జ్ఞానవంతులై యుండవలెను.

3. ఇందు హరిశ్చంద్రుని సత్యవాక్య పరిపాలనకుఁ చంద్రమతి ప్రాముఖ్యురాలని యగపఱచ యత్నించినాడను. ఈనాటకంబునవచ్చు ముఖ్యపాత్రల పూర్వజన్మ వృత్తాంతంబు నేనుత్తర హరిశ్చంద్రచరిత్ర నుండి గ్రహించితిని, చంద్రమతి దాస్యమునకుఁ గారణంబు బ్ర॥ వీరేశలింగం పంతులవారు దుర్వాస శాపమని కల్పించిరి. ఆ కల్పనయుఁ జక్కఁగనున్నది.

4. నాటకసాంఘికు లక్షరాస్యులుగను సంస్కారవాణులుగను-నుచ్చారణశుద్ధిగలవారుగ నుండినచో నేనాటకంబయినను బాగుగనుండును. అటులేక, చిలుకపలుకులవలె పలుకులునేర్చి-యపశబ్దంబులుచ్చరించుచు, గాలిని నఱకువారిబలెఁ జేతులెత్తిదించి-దేహము పలుమారు కదలించి, రంగస్థానమంతయు దిరుగుచు, నటించినచో, నట్టి నటన, జనసామాన్యము మెచ్చునుగాని విద్యావంతులు మెచ్చరు. నేత్రభావముచేతను, ముఖభావముతోను, నించుక దేహచలనంబుతోడను, శబ్దోచ్చారణ సరణిని, జనులు మెచ్చులాగొనటించువాఁడు నటనాసమర్థుఁడు. ఆంగ్లేయ నాటకములలో వేషములు బుచ్చుకొనువారనేకులు, తమ వేషమునుగుణించిన నటనలోఁ బ్రాముఖ్యతఁగలుగఁ జేసికొనుటకు ననేకసంవత్సరంబులు నటన నభ్యసించుచుందురు. అట్టి నటనాసమర్థులు మన యాంధ్రదేశములో నెవరో యొకరిరువురున్నవారు. అట్టి యొకరిరువురునైతము నటనను జక్కఁగ నభ్యసించి వృద్ధికిఁదేకయున్నవారు. జనులించుక మెచ్చిన క్షణమున నగర్వించి-నటనలోఁ దామేభరతాచార్యులమని యెన్నికొని యున్నది కొంచెము పోగొట్టుకొనుచున్నారు. నటనాసామర్థ్యంబు లభించుట కష్టతమము. వన్నెఁబూసికొని రంగస్థానమున నిలిచినమాత్రనే-నేర్చినమాటలువచ్చును-దైవమిచ్చిన కంఠముత్తి పాడుటవచ్చునుగాని నటనరాదు భావనేర్చి, దానిరసము గ్రహించి, తనవేష గౌరవమును మఱవక-తన్ను తానుమఱచి-తనది వేషముకాదు

గీ॥ వెలయు మహిమాన్వితు లైన వేదవిదులు
విడచి గృహములు నాసెను మునులు నేఁడు?
విత్తమిందు నాఁడు నేనేని చేఁడునార
మీరు? మీయెడకుఁ గ యీభూరిధనము?

మానివరా! సకలము మీసొమ్ము. నాయొయునంతధనంబుఁ గొనిపోవ నగు. (సత్యకీర్తినిఁజూచి) సత్యకీర్తీ! ఈ మునివరులడిగిన పరిమితిస్థలంబున కెంతధనంబు గావలయునో యంత ధనంబిమ్ము.

సత్యవ్రతుఁడు.—మహాప్రభూ! ఎనిమిదికోట్ల ధనంబిచ్చిన వారికొలతకు సరిపోవునని నేననెన్నద.

హరిశ్చంద్రుఁడు.—ఇంతియకదా! ఒకకుటుంబి శారీరక్రయమిది. మంత్రీ! అంతధనంబు వేగమ్మొయిమ్ము

విశ్వామిత్రుఁడు —హరిశ్చంద్రా జగదేకదాతవునీవు. మునినికాయమునకుఁ జెన్నిదిగ నిజాంగుళులచే యటువిస్తళంబులఁ గుటీరంబులు గల్పించుకొని యుండు వారు యింకోటిధనంబు నెచటదాఁచుదుము? యాగసన్నాహంబులకు గూడ నీ కరుణచే నిక్షేపంబు నీపై నప్పగించి యుందును. నవముకొనఁ గొనిపోవుదును. హరిశ్చంద్రా! నేఁబోయివచ్చెద నాకై శిష్యులందఱుఁ గాచియుందురు. (అనుచు లేచును)

హరిశ్చం.—మునివరా! వందనంబు లాచరించెద.

విశ్వామి.—ఆయుష్మాన్ భవ. బ్రాహ్మణగణాయత్తో భవ.

(నిష్క్రమము.)

హరిశ్చ.—సత్యకీర్తీ! ఇప్పుడుగదా మానసానందంబు నాకు సంపూర్ణంబుగఁగలిగెను. ధన్యుండనైతిని.

సత్యకీర్తి.—మహాప్రభూ! యిప్పుడుగదా నేఁ బెంతాలోచనాంబుధిలో మునిఁగితి.

కుని వారిపైఁ దగవృత్తానిగా నియమించి వారినిఁబిల్చి పిచ్చిఁ జేసెద. నేఁజేసెద వదలను. ఆచాండాలుని వసిష్ఠునిమాట తోటు పఱచెద. ఖరముపై నెక్కించెద. భంగపఱచెద. అటులొనరించువఱకుఁ గంటి పై తెప్ప వేయను. వేయను. ఈనిర్ధారణము మఱల్పు శూలివశము గాదు. తామరసనాళి వశముగాదు. ఆనీచుఁడు వసిష్ఠుఁడు నా మహిమ నెఱుంగక యంతటికతన ప్రతిసరయొనరించెను. నామహిమ సామాన్యమా?

సీ॥ అరివర్గవితతికి నాఁజని యొదచిచ్చు. వీరరాజికి దయావేశముద్ర.
మునిజనవితతికి ఘనమైనకనుకట్టు. సచ్చరితాళికి రచ్చపట్టు.
ఘనవాదాంధాళికిఁ బగినసిద్ధాంజన మజ్జా మదకల భాంకుశంబు.
అవివేకతాజీర్ణ ఘుణఁచెడిగళహస్త. ఘనుఘవార్ధనిధి బడబాగ్నికోటి.

గీ॥ సాధుజనభూరిసంతాపసాంద్రనిద్ర.
వాదుకెక్కినవారికి వాలుమెక్కు.
నిక్కపై వచ్చువారికి యుక్కడగడ్డ.
నాచరిత్ర మెఱుంగఁడా నీచమాని.

చూపెదనాసాహసంబు. ఇపుడెపోయి క్రొక్కొడిమృగముల సృజించి దిక్కులెల్ల వెక్కసముగ బాధించులాగొనరించెద. పోయెద.

(నిష్క్రమము.)

---

## పంచమరంగము.

### మతంగకన్యలు, నక్షత్రకుఁడు.

### అనుబంధము 8.

1. మతంగ. చెల్లెలా! నాయన్న చెప్పిన రాజవహ్నుఁడు రాఁడాయెఁగదా? వచ్చునో? అటులనే తనదోవపట్టుకొని పురికివెళ్లునో?

# ద్వితీయాంకము.

## ప్రథమరంగము.

### ఆరణ్యము.

{హరిశ్చంద్రుఁడు, చంద్రమతి, లోహితాస్యుఁడు, సత్యకీర్తి, మతంగకన్యలు, విశ్వామిత్రుఁడు, నక్షత్రకుఁడు.}

అనుబంధములు 11–12.

**చంద్రమతి.**—ప్రాణనాథా! మేకంబునెపంబున మైమఱచి మీరిదెలుంగక యెంతదవ్వు వచ్చితిమి. వసిష్ఠులవారి యాజ్ఞ మీఱితిమి.

అనుబంధము 13.

సీ॥ ఒసపరి బంగారుపసఁగాంచు చూడ్కుల నెసఁగారు జింకకై యేల యలఁతి?
మాయావిఁబోలుచు మాయలఁబన్నుచు మాటుమాయ మమ్మిటు లటునాటించె
మనసేమి మిన్నై మనగురువులవారు గఱపి యితముల గడచి మనము
మేకము నప్పున మీరిఁదెలుంగక మితమీఱ వచ్చితిమయో మేనుబడలె.

గీ॥ గాధిపట్టి చక్కఁగలనైనఁ జోరవాని
పలికి ప్రోలికి రుగఁ దలఁచునొ కు
నెదుఱుపడఁగనేల యెమ్మెల మేకమాయో?
కోరనేల ముద్దుకొడుకు దాని!

**హరిశ్చంద్రుఁడు.**—ఇంతీ! వేటకై కాంతారముఁ జేరినపుడు చిత్రవిచిత్రపు మృగములు కంటఁబడుట యేమియచ్చెరువు? అందునఁగంటి కింపైన మృగమునన్ బట్టియిమ్మని రాచపట్టి వేఁడుట యేమియరుదు? దానికై యింతచింత యేల? ఇఁక నా దేహము బడలెనని చింతించెదవా? దాని కేమి యిచటనించుక విశ్రమించుకొనిన నలసటపోవును.

హా! హా! నాప్రాణప్రియునకు నిదురపట్టినది. నిశ్శబ్దముగ నుండిన నిదురచక్కఁగఁబట్టి యలసటఁదీరును. ఆపాడుజింకకై యెంతపరుగిడెను. ఎన్నిపొదలు దూఱెను! ఎన్నికాళ్ళు కోనలఁదిరిగెను! ఎన్ని మలలెక్కెను! ఆగాపుడఁపు మెకము దొరకదాయెను. నాపతి యతి శ్రమపడెను. దేహమెల్లఁజెమటచేఁ స్నానము చేయించినరీతి యున్నది. (అనుచుఁ జెమటఁదుడిచి పయ్యెదచే గాలివిసరుచుండును.)

హరిశ్చంద్రుఁడు.—(హా యని యుఱచి దిగ్గున లేచి) ఏదీ! నాతలఁదన్నిన బ్రాహ్మణుఁడు? ఏదీ! ఇప్పుడిచటనుండెనే? (అనుచుఁబలవరించుచుండును.)

చంద్రమతి.—(తనచేతికడియము దీసి దిగఁదుడిచి పాఱవేసి) ప్రాణప్రియా! ఏమీవికారము? నేనిచట నేయున్నదాననే? మనలోహితుఁడు దప్ప మఱియొకఁ డిచట నడుగిడలేదే? ద్విజుఁడెవఁడు? అతఁడు నిన్నే మొఱరించెను?

హరిశ్చ.—(తెలివి తెచ్చుకొని) భామామణీ!

ఉ॥ చల్లని నీమృదూరువులఁ జంద్రమతీ! నిదురించి యుండగా
తుల్లసుఁడే ద్విజుండొకఁడు చూపులనిప్పులుగ్రక్కి నేను భీ
తిల్లఁగ నాకిరీటమును దీవ్రగతిన్ బడఁదన్ని వైభవం
బెల్లహరించెనయ్యొ భయమించఁ గలంచెను గాత్రమ్ములన్.

అయ్యో! ఆద్విజవరుని పదతాడనంబున నాతలదిమ్ముబట్టెను. ఇది మతివిభ్రమమో మోహమో స్వప్నమో యథార్థమో తెలియకున్నది ఏమిసేయుదు? ఇఁకముందేమి రానున్నదో కదా? కాంతా! ఆద్విజుఁడెవఁడుండును? ఏకారణంబున నాతలఁదన్ని యుండును? ఎచటికి వెళ్ళియుండును?

చంద్రమతి.—ప్రాణపతీ! ఇదియొకదుస్స్వప్నము. తత్ఫలంబు మిమ్మంద

సురటీరాగము రాగసురభి యైమించి
సురలోక సుఖము భాసురముగ నిడును.

**హరిశ్చంద్రుడు.**— మాతంగకన్యకా! మీగానం బాహ్లాదకరంబు. అలరితిమి. (సత్యకీర్తిం జూచి) సత్యకీర్తీ! వీరికిం బసదనం బొసంగ సెలవిమ్ము.

**సత్యకీర్తి.**—(పళ్లెరములో నూతనవస్త్రభూషణములు పెట్టి దూరముగ నుంచును.)

అనుబంధపద్యములు 15–16.

1. మాతంగకన్య — సార్వభౌమా! ఈ వస్త్రభూషణములు మాకేల? మేము సహజసౌందర్యప్రకాశితులము మాకు సాధనంబు మాకేల? దీని నుండి తాపశాంతి గలుగునా? మేను దెప్పియాఱునా? నిప్పులు గ్రక్కుచు సూర్యకిరణములు బాధించుచున్నయవి కావున మీ తెల్లగొడుగిచ్చి మమ్ము రక్షింపుము

**హరిశ్చంద్రుఁడు.**(నవ్వి)—మాతంగులారా! జాతికిఁ గలది మతియనునది నిజమయ్యె. రాజాధిరాజులకు చక్రవర్తులకు సార్వభౌములకు జయచిహ్నములుగ నుండు మా శ్వేతాతపత్రంబులు పరులుపయోగింపనగునా? కట్టుగుడ్డలిప్పించినగునా? మా తాపం బాఱుటకు వేఱొక పెద్దిదైన నడుగుడీ. త్వరపడ.

**మాతంగకన్య.**— సార్వభౌమా! మేలుమేలు. ఈబాహ్యతాపం బెట్టులైన నణఁపనగు. ఘనాఘనా! అంతస్తాపం బణఁపసాధ్యంబుగాదు.

సీ॥ చాతకవితతి జీమూతజాలముఁగోరు తీరునఁ మీరాకఁ గోరినాము
స్మరరూప! నీదు రూపస్మరణంబున నీజంబు మానసంబు పేదనాటి
రాజశైలసాంద్రాను రాగాంకురంబులు ఘనా! యీయాసలు కాంకురములు గనుమ
ఘనతరంబైన నీయనురాగసర్గంబు గురియించి వేవేగఁ నార్చు ఫలము.

గీ॥ సొలపుఁ జావులు దెలుపు మా పలుపుఁ బోలుపు
గాంచి చేరువరావించి కరుణనించి

మావీపు మేముజూడలేము. రక్తము స్రవించునేమో నీవేచూడుము. నాయనా! చచ్చుచున్నాను. నాకు నీబుణానుబంధము నేటికిందీరెను. తల్లిపోయిన కూనలమైనను తల్లిని స్మరింపకుండ యిన్నిదినంబులు గాపాడితివి. తుదకుం బ్రీతిం బెంచిన చిలుకను బిడాలముపాలుచేసి నట్లులాయెనుగదా! ఏమిసేయుదు (ఏడ్చును)

2. మాతంగకన్య.- తండ్రీ! ఈరాజ చాండాలుండీ వనంబుం జేరెనని విని పిల్లికిందాలంగు చిలుకలవలెం దొంగంజూడ, నాయక్కయ్య, తనగాన ప్రవీణతం జూపనెంచి, పన్నుగాలాపించి, పిలిచికొనిపోయెను. పులిపొద లేడిచొచ్చురీతి, భయపడుచుండిన వీని పైపసలుజూచి రాము కసికోర్వక, కంతునిరంతుకుం బిలిపితిమి. ఎండమావులంజూచి జలమని యాసించినరీతి, వీనిమైమెరుపు జూచి వీండొకపురుషుండని యాశించితిమి. ఈరాజ చాండాలుండు షండుండని తెలియమైతిమి. రతిసుఖము గానకపోయినను, తిరస్కృతులమైనాము నంతటి నోమైన నోమమైతిమి. ఈమూర్ఖశిఖామణి మాయమ్మను గాంబంధుని యెదుట దీనమాయెను. చెవిటివానికి శంఖము వూదినట్లాయెను. మేమొకటి తలంప, దైవమొకటి తలంచెను. నాయనా! పూజనిముగిసెను. నీ పాదములు చూచితిమి ఇంతియచాలు. అనాథలను మమురక్షించు వాడు దైవమని వానిపై భారముంచి, ప్రాణంబులు వదలెదము.

(అనుచుం బ్రాణంబు వదలుచున్.)

విశ్వామిత్రుండు.—(వారినితోనె ప్రక్క తోడ్తెచ్చికొని హరిశ్చంద్రునిం జూచి.) ఓరీచాండాలా! హరిశ్చంద్రా! నాయంగనబిడ్డలను జంపితివి గదా? నేనెరుగకుంటిని ప్రళయకాల కీలసమానకంఠఫాలనేత్రానలజ్వాలలైన క్రోధాగ్నిజ్వాలలు నాయందున్న విశ్వామిత్రుండని, మునిజాలము సర్వకాలము నన్ను మరువకయుందురు. ఓరి దుర్మదా! ఈకుసుమ కోమలాంగులు, పసిబిడ్డలు, నీ ఘాతముల కోర్చు వారా? ఇంతటికార్యమా! ఇంతటిదౌష్ట్యమా! ఆ దురభిమాన

సీ॥ శుద్ధాంతసౌభాగ్య సుఖమందు నీవయా పరసేవకోద్యుక్తవె? పద్మగంధి!
రమణీయ చీనాంబరములఁ గట్టెడు నీవు మలినవస్త్రములంటఁగలవె? మగువ!
పతులచ్చి కనుసన్నఁబడయ నేర్చిన నీవు పరులయాజ్ఞకు లొగ్గి జరుగఁగలవె?
కలమాన్న పాయసంబులు రుచించని నీకు కఱకుటన్నము రుచిగలుగు నెటుల!

గీ॥ దోసఁగు లెవ్వియు నెఱుఁగని కుసుమదేహ
మెటుల పరగృహ కష్టాబ్ధి నీఁదఁగలవు?
యెటులనరవృత్తు పను సంకటము నోర్వఁ
గలవు? కోమలి యెటుల త్యజింపఁగలను నిన్ను!

కోమలీ! ఆమాటలిఁక వినఁజాల. నీవు లేక నేఁబ్రదుకఁజాల.

చంద్ర.---నాథా! ఇదియేమి వ్యామోహము? పౌర్వజన్మార్జిత కర్మఫలంబు మన మనుభవింపక తప్పునా? "అవశ్యమేవ భోక్తవ్యం కృతం కర్మ శుభాశుభం" అని విధి లేదా? ఋణానుబంధములు కలలవంటివి కావా? దుశ్శీల క్రియాలోలుఁడగుటకంటెను దురితము కలదా? దేహము వాయుసంచలిత దీపిక, యెపుడారునో తెలియదు. జలధిలోని తరంగము, యేనిమిషమున మునిఁగిపోవునో యెఱుంగము. పుత్రమిత్ర వనితాగారాది సంయోగములు చంద్రకళలు. ఎపుడు తరిఁగిపోవునో యెపుడు మేఘాచ్ఛాదితములై మఱుఁగుబడునో తెలియదు. జన్మజరారోగ విపత్తిమరణంబులను దుర్దశలకు జిక్కిన శారీరసంబంధములు నిత్యములని నమ్మి వాని వియోగమునకు దుఃఖింపనగునా? ఏల యీ వ్యామోహము? జన్మజన్మాంతర సంచిత దురితఫలంబు లిప్పుడీరీతి ననుభవింపవలెనని బ్రహ్మ మన నొసట వ్రాసియుండ మనము తప్పింపఁగలమా? ప్రాణపతీ! ఇది నీకొక కష్టమని యెన్నకు. కష్టము విషమూలమైనను కొన్నిసమయములలో మధురఫలంబు నిచ్చును. నాథా! "జాతస్య మరణం ధ్రువం" యనుట నిస్సందేహముగదా. శరీరము బాయునపుడెవ రుండి రేమిఫలము? ఏమియుండి నేమి ఫలము?

నక్ష.—కాలకౌశికా! సాయంకాలమునకు వచ్చెద. ఆధనము నాసొమ్ము సుమా. మాగురువులకుఁ జెల్లఁదగినదికాదు.

హరి.—ఏమయ్యా! నక్షత్రకా! ఆమాటలాడెదవు? విశ్వామిత్రులవారి ఋణమునకై యిచ్చినసొమ్మది.

నక్ష.—ఓయీ పిచ్చి! నీకులమున నెవ్వఁడైనను తరవుకాండ్రపని చేసి యుండినచో నీకీధర్మము తెలియుచుండెను. నేనిన్నిదినంబులు నీయొద్ద బత్తెములేని కొలువుసేసితి ననుకొంటివియా? నేనేమి నీపినతండ్రి పెత్తండ్రి కొడుకునా?

హరి.—అయ్యా! నీవు నీగురువుల కార్యార్థము నావెంటవచ్చితివి. నే నేల బత్తెమియ్యవలెను?

నక్ష.—ఏమయ్యా! నీయెదుటనే దినము కాలుకోటివరహాలిచ్చినను వారకువాఁడు కాఁడని నన్నుఁజూపి నాగురువు పలుకలేదా? "నాజీతము నీవిత్తువని" ననుఁజేరఁదీసి చెవిలోఁబలుకలేదా? చదువులు వేదపాఠము స్నానజప సంధ్యావందనంబులు వదలి యెండవేడిమికి వాడి పగుగ్గై గుట్టలుగుట్టలు తిరుగుచు జీర్ణపర్ణము లాహారముగఁ గొనుచు గుడిగుండ్లు పాడిండ్లు గుహాలు వసతులుగాఁజేసికొని దాసఁగులు గుడిచినది మఱచితివియా? జీతవాతము లేక వాతాతపవర్షంబులఁజిక్కి నీవెన్నడితిరుగుట నాతలవ్రాలా? కాఱడవులలో నీవు బడు రారాములఁజూచి పోరామిఁబూని ఋణముగారింపక వదలిన దోషము నన్ను జుట్టుకొనెను కాఁబోలు? మంచి యూరితేరిన కృతఘ్నుఁడవు. పాముకుఁ బాలుంచినఁ గఱవకయుండునా? వేమునకుఁ బాలుపోసినఁదీపగునా? చాలు. చాలు. మారుమాటలాడకు. నా గురు ఋణంబిచ్చెదవా? ఇవ్వవా? ఈబండకూడు కుడుచుటకంటె చావుమేలు.

హరి.—విప్రపృథకా! హెచ్చు మాటలాడకు.

ధర్మ్యమ్ముగొట్టినట్టు తిరుగుచుందునా? ఏని శుంచి, నడనదీక్షను గుతించి యేరై నఃబూటకాపురై కేని నీవు గోరినధనమంత్రియు నిచ్చి కొనియెద.

నక్ష.---అయ్యా! ఆనాడీ' సత్యహరిశ్చంద్రుడని ఖ్యాతినంది యనేకా ధ్వరంబు గావించి సమస్తరాజ్యము విశ్వామిత్రునకు దారవోసి నిత్యకీర్తినిఁగన్న ... శ్వభ్రాముకుఁ బూటకాపెనరుండవలెనా? అతని నచనంబే ప్రమాణంబు ఇతఁడు త్రిశంకు సూధవునికొమారుఁడు.

వీర.—(హా! హా! హా! యని నవ్వుచు) వీనియబ్బ మ్మూడుపాపాలొన రించి త్రిశంకుఁడని బిరుదందెను. అతండ్రికొడుకే యితఁడు. అబ్బను మాఱ నిచ్ఛయించి యెన్ని పాపంబు లొనరింప సమకట్టినాడో? తండ్రి యాచారమే కొడుకుది.

హరి.—ఓరీ! చాండాలా! ఒరీ' మాతంగాధమా! సురాపానమత్తుచే మైమఱచి ప్రేలకు

కం॥ దండగమున ప్రేలుసమా
చండాలుఁగతిని మధుపసంగతి మదముల్
నిండారి;...నీచజాతికి
నుండును శుచిబుద్ధి దూరముండును యధమా!

ఓరీ! మాలా! కల్లుద్రావి యొకలెఱుఁగక పాలుమాలి ప్రేలెదవేల్ని ద్వారము ఁదుమూ. నోరె త్తకుము.

వీర.—ఓరీ, త్రిశంకుపట్టీ! నీవిప్పుడే యెంత పెద్దవాఁడవైతివి?

శా॥ ఓరీ! రాజకులాధమా! వినుకి, యోహో! నీకునౌన్నత్యముల్
మేరల్మీఱ నెఱుంగ నాయెఁగటనా మిథ్యాప్రలాపంబులున్?
ధారాళంబుగ నీగతండ్రి యును నాతండ్రిన్ భజించెన్‌గదా!
గారాళంబుగ మద్యమాంసములు మాయింటన్ భుజించెన్‌గదా?

ఓహ్హో! చిన్ననాటిమాట మఱచితివో? త్రిశంకుపట్టీ! నీరక్తమించుక వెలితిసి శోధింపుము. కల్లువాసన యుప్పుడుగదా నీకుఁ దెలుస్తును.

కో॥రా.—ధాత్రీతరువరా! యిట - ఫలములుపండెడు
రాఘు.— ఉల్లమురంజిల - నూఁగెడుకొమ్మలు
లోహి.—పల్లవములగుమి - ప్రాపుగవాసిలు
కో॥రా.—చిలుకలపలుకులు - చెవులకునింపులు
రాఘు.— కలనాదంబుల - కలకంఠంబులు
లోహి.—శారికలనుగను - చక్రాఁగఁబలుకును
కో॥రా.—కూరిమిపలుకులఁ - గులుకుచు మముఁగను
రాఘు.— ధరనంబెడునీ - తరుశాఖలు గను
లోహి.—ధరణీతరుణికి - దండము లనుచును
కో॥రా.—శ్రీతగరమ్మని - పిలిచెడు మముఁగని
రాఘు.— కోఁతియాట యిటఁ - గూడును మనకని
లోహి.—మిత్రమ! కాలము - మీఱును త్వరపడు
కో॥రా.—రాత్రికి భయపడు - రాచకొమారుఁడు
రాఘు.— భయమేమిర యిట - కాలిక లుందురు
లోహి.—దయవిడి గురువులు - తడసినఁదందురు.

కోదం.----ఓరీ! లోహితా! ఇచ్చటఁ జల్లఁగనున్నది. ఈచెట్టుకొమ్మలు భూమివరకు వంగినవి. కోఁతియాట యాడుదుమా?

రాఘు.---కోఁతియాటకన్నను గుండ్లాడుట బాగుగనుండును. నాదగ్గఱ గుండ్లున్నవి. ఆడుదము.

లోహి.---అన్నలారా! ఏ యాటయువలదు. మనగురువులవారి యానతిచొప్పున సమిధలు కుశ పత్రపుష్పములు తీసుకొని చీకటికాక మునుపే యిల్లుచేరికొందము.

ఆ॥వె॥ అయ్యగారి యాజ్ఞ ననుసరింపకమేము
ఆటపాటలందు నధికమమత
నుంటిమేని గోపగింతురు మముువారు
మిత్రులార! దీని మీరు కనరొ!

ఏమే! సమిధలు దర్భ తెమ్మని పంపితిమిగాని కాఱడవులలో దూరి కంచగ్రొవ్విన గుట్టలుగట్టులు పుట్టలునెక్కి పాదు పాములతో గఱపించుకొమ్మని చెప్పితిమా యేమి? ఎంతమిడిసిపాటుగల పోగుకుపోవు వాడు. ఉండుడు దొరకొమారుడని "యడ్డియాజ్ఞ లేక పెంచినావు." "నీపిల్లవాడు పోగు రెక్కి పుట్టయెక్కును పాము కఱవవద్దని" వాకట్టుమంత్రము వేయించి యుంపనితప్పు మాయందున్నది కాదో లు? ఎటులయిన మమ్ముక్షమింపుము. నీపిల్లవానిపైన నీకు నెన రుండనేని యింటిపనులన్నియు నరవేర్చిపొమ్ము.

ంస.—అమ్మా! నీయిష్టానుసారం బొనర్చెద.

౦.—పొమ్ము. ఇంటిలో వెళ్లి దీపారాధనచేయుము.

(నిష్క్రమము.)

---

పంచమరంగము.

(అరణ్యము.)

చంద్రమతి, లోహితునిశవము.

అనుబంధము 88.

సీ॥ నాపూర్వసుకృతంబు నాపూర్ణవిభవంబు, నాపుత్రరత్నంబు నాముదంబు
నాకామితార్థంబు నాకామితఫలంబు, నాసుఖాబ్ధిరాశి నాదువాసి
నాగృహదీపంబు నాదునిక్షేపంబు, నామారురూపంబు నాతపంబు
నావలపుల కేడు నాకలుములవీడు నాలీలలకుఱేడు వాడు కేడు.

గీ॥ నాదుచిన్నిచిలుక నాదాత నానేత, నాయనుంగు కేత నాదుభ్రాంతి
ఈడు లేనివాడు పోడిమివాడయ్యె గాచుకొరఁతముగను వీడెమేను.

ంకటా. లోహితా! పట్టభద్రునికూర్మి పట్టివగు నీకు నిట్టికట్టడిచావు ప్రాప్తిల్లునని యాకట్టడిబ్రహ్మ నీనొసట వ్రాసెనే? నాయనా! సకలవిధాలభాగ్యంబును గన్న భాగ్యవతికి నీవుపుట్టక నాకేలపుట్టి

# చతుర్థాఙ్కము.

## ప్రథమరంగము.

వీరదాసుఁడు, హంసనారి, లోహితుఁడు, శవము.

వీరదాసుఁడు.—ఇపుడర్ధరాత్రి యాయెను. నిదురపట్టదాయెను. నాయుదరములోఁ జేతులుంచి కలఁచినట్లు సంకటమగుచున్నది. నాపాలిటి భాగ్యదేవత నాబహిఃప్రాణము. నాప్రాణపతి తన్ను వీధినిడి విక్రయించు పాపాత్మునిఁ జేపట్టితి నేయని నొచ్చుకొని యుండునా? నా తనయుఁడు, సముదంచిత నయుఁడు; నానందనుఁడు, మదీయాత్మాభినందుఁడు; నాసూనుఁడు, మృదువచన ప్రసూనుఁడు, నాపుత్రుఁడు, సమస్తజననచైత్రుఁడు, నాకుమారుఁడు, రూపజితమారుఁడు, నా దుష్కృత్యంబులు దలంచి దుఃఖించుచుండునా? అయ్యో! వారికిపు డేకష్టమొదవెనో గదా?....అయ్యో! మాలవాని కూలివానికి నాకేల వారిపై జాలి?

చం॥ అలజడిరేల చిత్తమున నర్థవిహీనుఁడనై మరీచిమ
త్కులవనుగూల్చితిఁగ, సతినిఁ గూరిమిదారను వీథినమ్మితిఁగ,
గొలువుననుంచితిఁగ సుతునిఁ గోమల కాయునిఁ జిన్నిబాలునిఁగ,
నిలిచితి మాలసేవకుఁడ, నింద్యుఁడనైతిని నన్నిటఁగ భువిఁగ.

ఇట్టి భూరిపాతకికి నాకేలవారిచింత? నిదురవచ్చునట్టున్నది. నేలఁ బఱెద.

(అనుచు ద్వారమునఁ బండుకొనియుండును.)

అనుబంధము 85.

(హంసనారి, లోహితునెత్తికొని ప్రవేశము.)

హంస.—(లోహితుని క్రిందనుంచి) హా! తనయా ఘోరాటవిలో శర

తండ్రిబలె సార్వభౌముఁడవై సర్వజనులను రక్షించి వార్ధకదశను ననుఁబోషింతువని తెలిసితినిగాని చిన్నవయసున నీవిటు పెనుమృత్యువునకు బలియగుదువని తెలియనైతిని. అయ్యో! నే నిపుడేమిసేయుదు?....నాయజమానురాలు లాలస్యము చేసితివని నన్నేమి దండించునోగదా? ఏమిసేయుదు?....లోహితుని, నాలోహితుని, కుమారుని, నాముద్దుకుమారుని, కటికనై నాచేతులార చితినుంచి ॥శ్రీకృష్ణార్పణమస్తు॥ యని పోయెద.

అనుబంధము 36.

దాస్యధర్మం బతిక్రమించితినేని దోషంబు వాటిల్లు. (లోహితునెత్తుగొని)

ఆ॥వె॥ చిఱుత! యిపుడు నిన్నుఁ జిచ్చులోఁగలిపెద
చిన్నిబిడ్డఁడ! నీకుఁ జిచ్చునిడెద
లోనముంచు చిచ్చులోఁ జిక్కి యింతలో
నిన్నుఁగలయుదాఁ నిజము తండ్రి!

వీర.—ఏమీ! యార్తారావము? అర్ధరాత్రము మీఱినపిదప శవమును దెచ్చి కాటిసుంకమియ్యక పనిఁగడతేర్పఁ జూచెదరు కాఁబోలు? ఔరా సాహసము! పోయిచూచెద. (అనుచు ముందరికివచ్చి హంసనారిం జూచి)

ఉ॥ హంసనేత్రి! నీవెవరు? సాహసవృత్తి నిశీథమందునన్
గారణమేమి నీవిటులఁగాఁటికిరాఁ? గరమందునున్న శృం
గారములోలుఁ బాలకుఁడు కాయముఁ బాసెనదేల? వాఁడు నీ
కారయనేమి కావలయును? నంతయు దాఁపక తెల్పుమా! యిఁకన్.

హంస.—పుణ్యపురుషా! నిర్భాగ్యయగు నాచరిత్రంబు దుఃఖకరంబు. దానివిన్ననేల? నేనొకవిప్రునింటిదాసిని. వీఁడు నాపుత్రుఁడు. విప్రుని బాధకులోఁబడి సమిధలు దెచ్చుటకై యటవికింబోయి యచట నొకకుటిలసర్పంబుచేఁ గఱవఁబడి ప్రాణంబులుబాసెను. మహాత్మా!

విశ్వా.—నక్షత్రకా! నీపై ననుమానముండునా? కటికచీకటికి వేయి కన్నులు వేయిచెవులునుండును. కావున రహస్యముఁగోరితి.

(అనుచు ధీరకునిఁ జేరి వానిచెవులో నేమేమో గొణుఁగును.)

ధీర.—స్వామీ! తెలిసెను. తెలిసెను. మీకుపలికినదంతయుఁ ''జాడా'' దప్పక చేసెదను. మీమెప్పు లందెదను.

విశ్వా.—అటులైన నేనదృశ్యుఁడనై నీచర్యఁ జూచుచుండెద. (నక్షత్రకునిఁజూచి) నక్షత్రకా! నీవును నావెన్నడిరమ్ము.

నక్ష.—స్వామీ! మీవెన్నడితోడ మున్నడితోడ రావలెను. రాకతప్పదు. మీరుపట్టినపట్టు వదలువారుకారు. వృథాశ్రమపడియెదరు. వాతూఁగంబు తూలంబును దూలించినరీతి నామహీపాలునిపై మీ రొనరించు దుష్ప్రయోగంబులెల్ల దైవము దూలించును. ఏనుఁగు నొమ్మును వెనుకఁ ద్రోయసాధ్యమా? పుల్లతో మేరుశైలము సాధించురీతి దైవసహాయ్యముగల భూపాలుని మాయోపాయముల సాధింపఁజాలరు. "ఎగదీస్తే బ్రహ్మహత్య దిగదీస్తే గోహత్య" యనినట్టు నాకు రెంట సంకటము కలిగించుచున్నవారు. యథార్థమాడితినేని యగ్గివలె మీరుమండుదురు. ఇందున మీరోడితిరేని మితిలేనిసంతాపము నాకుఁగలుగును. ఏమిసేయుదు? అనలేను అనుభవింపలేను.

విశ్వా.—నక్షత్రకా! చాలు, చాలు. నోటికి తాళమువేసికొని నావెంటరమ్ము.

నక్ష.—గురువులవారూ! నిజమాడితిరి. నోటికిఁ దాళమువేసికొనెడి యవస్థ నాకు సంప్రాప్తించినది. అటులనే చేయుచువచ్చెద.

(విశ్వామిత్ర, నక్షత్రకుల నిష్క్రమణము.)

(ధీరుఁడు మఱుఁగున దాఁచికొని యుండును.)

## తృతీయరంగము.

### రాజనగరు.

ప్రతాపచంద్రదేవుఁడు, హంసనారి, భీమఁడుఁడు, విభీమఁడుఁడు.

(సోమశేఖరుని శవము.)

ఉ॥ నాసుకృతోరువైభవము నాగృహదీపము నాతపమ్ము హా!
నాసుఖవార్ధి నాఘనసనాథసంపద నాముదమ్ము నా
వాసిచెలంగు నాత్మజునిఁ బాయఁగఁజేసిరి యెవ్వరో కటా యా
భాసురమూర్తినిఁ గనక ప్రాణమునిల్చునె నాకునిద్ధరన్?

అయ్యో! తనయా! దాదిబొమ్మునఁ బఱుండి హాయిగనిదురించు నిన్నేపాతకి యేబాలఘాతకి దొంగిలించెను? అయ్యో! నగలకై దొంగిలించి యుండినచో వాఁడేలనగలతో నిన్నెత్తుకొనిపోయెను. వెదుకఁబోయిన తలారులు నాసుతునివార్త కనిపెట్టరైరి కాఁబోలు.

(భీమగు, హంసనారి, ప్రవేశము.)

భీమ.—రాజాధిరాజా! ప్రతాపచంద్ర దేవరాజా! జోహారులు! స్వామీ! మీసుతునిపాలికి మృత్యువయిన ఘోరపాతకి శిశుహంత్రిని యిదిగో చూడుము. ఇదిగో నీశిశు శవము. ఇదిగో నీబాలుని భూషలు.

(రాజకుమారుని శవముఁజూచి.)

ప్రతా.—హా! తనయా! చందమామను నిరసించు నీముద్దుమోము పాలిగానయ్యెనే యీభామ? పుత్రా! నీప్రాణవాయువులకీ గ్రోలు క్రూరవ్యాళమాయెనా యీనాళీకవదన? నందనా! నీకంఠశోభి తకాంచనభూష లీకలికికిఁ గంటిమంట లాయెనా? కొడుకా! నీబంగారు చిలుకలరావిరేక యీబొమ్మరాకాసికి నంగారజ్వాలలాయెనా? చిఱుతా! నీయుంగరముల పచ్చనిడాలీ పచ్చిరక్కసికి వెక్కసమాయెనా! అయ్యో! ఈమానినీ పిశాచిక నీవేదోషమొనర్చితివి? తన

**హంస.**—శ్మశానరక్షకా! వలదీస్వామి ద్రోహబుద్ధి. ఇహపరములు రెండు నాలోచింపుము.

**వీరదా.**—(వీరబాహుం జూచి) వీరబాహూ!

చ॥ వెఱచినవాని, యుద్ధమున విల్లును వీకుచు వెన్నుఁ జూపుచున్
బఱచినవాని, బాణముల బాధకు నోర్వఁగలేక పూరియున్
గఱచినవాని, నీవెగతి కావు మటంచను వానిఁ, ద్రావిమే
నఱచినవానిఁ, బ్రోవఁ గను మామకఖడ్గము నాతిఁ ద్రుంచునే?

అయ్యా! అబలురగు నబలల తలద్రుంచు నలవాటు నాకరవాలమునకు లేదు. కావున నేనెటు లీ సాధ్వీమణి తలఁద్రుంతును?

**హంస.**—ప్రాణపతీ! సమస్తనీతిశాస్త్రార్థకోవిదుఁడవగు నీకు నేఁ దెలుప నగునా? "ఎంతటి పాతకినైనను భరింతు, స్వామి ద్రోహిని భరింపఁజాల" నని మున్ను భూదేవి శ్రీహరితోఁ బలుకదా? "జాతస్య మరణం ధ్రువం" యని యనుభవజ్ఞానంబునఁ బెద్దలానతిరిగదా? శరీర మనిత్యమని తెలిసికదా ధర్మసంగ్రహమే ముఖ్యమని జ్ఞానులాడిరి? వధించువాఁడెవఁడు? వధ్యుఁడెవఁడు? ఈకర్మములన్నియు జగన్నాటక సూత్రధారియగు శ్రీహరిమాయలు వలదు సందేహంబు. ప్రాణపతీ! బాలఘాతినియని సడిఁగాంచి యీయాత్మీతి నే మనఁజాల. పరుల కరవాలమునకు బలియగుటకంటెను, నీదార నీకరాంచిత కృపాణధారకు బలియగుట ధర్మము కాదా?

ఉ॥ దారశిరమ్ముఁ ద్రుంపుమ యుదార పవిత్ర చరిత్ర! నేనమ
స్కారమొనర్తునీకు. మది సందియమేల? విరుద్ధధర్మమిం
దారయఁగానరాదు. పతియాజ్ఞ మీఱఁగనేల? దానిచే
గౌరవమందనేల? భిదురమ్ముఁ గరమ్మునఁ బట్టుఁడీ! వడిన్

(క్రిందపడిన కరవాలము చేతికిచ్చి.)

నాథా! ధైర్యమ్మున నీదారశిరముఁ దఱుగుము. వలదు సందేహము.

నీయిష్టార్థఫలభోగినిని ముద్దుమోమై ననుఁజూచి దయఁజూపుము. వలదీ మ్మఱపుఁబట్టు. నాహితంబు నింటి వేని నీసుతుఁడు బ్రతుకును. నీసతి ప్రాణంబులు దక్కును. నీకీర్తి నీకొసఁగుదు. మరల సార్వభౌముఁడవై సుఖసాగరంబునఁ దేలుచుండువు. చక్కఁగ నాలోచింపుము. సంశయింపకుము. అనృతంబు ప్రాయశ్చిత్తార్హంబుగాని దురితంబు. నమ్ముమిది.

హరి.—మునివర్యా! ఇఁక మీరిట్టి మాటలాడకుఁడి.

ఉ॥ ఆడ నలీక మిన్నటికి, నార్యపథంబును వీడ నెన్నడుం
గూడను హీనజాతులకుఁ గోసఁగి చానల, స్వామికార్యమే
కీడొనఁగూడినన్ వదలఁ గింకరవృత్తిని, మాటలేల! నే
వేఁడను నిర్జరేంద్రపదవిన్, చెడుచేఁతలఁ బద్దియిచ్చినన్.

మునిసార్వభౌమా! ఈ సాంసారికతాపత్రయంబున ననుముంప యత్నింపకు. భవసాగరంబునుండి దరిఁజేర్ప నీశ్వరుండున్నవాఁడు. నీనుపువ్వు మాల చేసితుల నేఁ గూడను. ఈసుతుని నే నొల్లను. ఈసతిని నే నొల్లను. సత్యంబొకటి నను వదలకున్న నాకదియె సర్వసుఖము. ఈయనిత్యములైన సతిసుత రాజ్యసామ్రాజ్యములకై వేదనిగదిత నిత్యసత్యంబు వదలుదునా? వదలను. నా దేహం బీ చాండాలునకమ్మితిని. వానియాజ్ఞాధారకుఁడ నేను. స్వామిద్రోహిగాఁజాల. వదలుము నాకరవాలము. కదులుము నీవిచటనుండి. వదలము హరిశ్చంద్రుని మనము.

(అనుచుఁ గరవాలము నెత్తును.)

(పైనుండి "హరిశ్చంద్రా సైఁపుము నీసత్యభాషణమునకు మెచ్చితి. సత్యహరిశ్చంద్రుఁడను పేరు సార్థకపఱచితివి" ఈ శబ్దములు వినఁబడును.) (అందఱు నిశ్చేష్టులై నిలుతురు.)

తనపతి సత్యంబు స్థాపింపఁదలఁచి
మునికి నిమ్మని హితమ్ము ఁదెల్పి తాను
సుతునితోఁ బతివెంట సుఖములఁబాసి
వెతలంది యడవిలో నేగుచునుండె
నారచీరలుగట్టి నగశిలములనను
భూరికష్టంబులు పొందెనుగాదె?
పోటుమాటలతోడఁ బురుషునిఁగలఁచి
మోటుపాటానరింప నూహించు వడుగు
మాటల కపటంబు మానిని తెలిసి
నీటుగాఁబతియెద నిలిపె సత్యంబు
దావపావకుఁదేర్చి దారిఁగప్పఁగను
పావకుఁ బ్రార్థించి పథముఁగల్పించె
దాసిగాఁ దన్నమ్మి ధర్మవాక్యంబు
వాసిగానిల్పఁ బతికిబోధించె
తపసుంతమిమ్మని క్రమముజెట్టు వేళ
ధవునిపై నలుగక ధర్మమంచెన్నె
స్వామియానతిఁబూని భార్యను బంప
భూమికుఁడెదలోనఁ బొందె సందియము
పతివనటునుబాసి వైరాగ్యములను
హితవుగ బోధించి యుంచుకయైన
కదలక యోగిని కరణిఁగూర్చుండి
హృదయాంబుజంబున హృదయేశు నిలిపి
కరవారధారకుఁ గంఠంబు నిడియె
సరసిజాననలార సరవి నీ సాధ్వి

కరుణను వదలించు కలుషము ఋణము
మరణము వెసఁ దెచ్చు మందగు ఋణము 122
ధృతిని నీఱొనరించు తేజము ఋణము
చితిలేక కాల్చును చలరేఁగి ఋణము 124
సతిని దూరముచేయఁ జాలు నీ ఋణము
సుతుని వైరిగఁ జేయఁజాలు నీ ఋణము 126
బంధు మిత్రాదులఁ బాపు నీ ఋణము
బంధురకలుషాల వాలమీ ఋణము 128
మనుజుఁ బిచ్చిగఁ బిల్చు మహితమీ ఋణము
మనిన పీనుఁగఁ జేయు మానవక ఋణము 130
కింకరవృత్తిని గింజయుఁ దినినను
రంకుడువృత్తిని గంజిఁ ద్రాగినను 132
ధర నుంఛవృత్తినో దాస్యవృత్తినో
తిరిపెమెత్తియు మఱి తీర్థసేవననో 134
సాహసవృత్తిని సంసారులగుచు
దేహయాత్రనుసల్పి ధీరులై మనుఁడి 136
ఋణముచేయక యుండు రీతినిఁ గనుఁడి
గణనీయులై మహాఖ్యాతినిఁ గనుఁడి 138
అప్పెంతయున్నది యనియెంచి ప్రొద్దు
దప్పించుకొని మీరు ధరణిలో మనుఁడి 140
అప్పు ముప్పయి మీకు సనమతిఁ దెచ్చు
అప్పు నిప్పయి మిమ్ము నశియింపఁగాల్చు 142
అప్పొనరించువాఁ డధమాధముండు
అప్పు లేకున్నవాఁ డమరేశుఁ డవని. 144

ఏదినమయినా-నీదయబూను శ్రీదారా-నను-మానా
శ్రీదయానే-శ్రీదయానె-మోదాదాయక-నీకవునా।సారి।౨।

## 16. అఠాణా రాగము - ఆదితాళము.

2 మతంగకన్య.—ఏల-భూపా-చలమేలా-యీలాగున।ఏలా।
మేలు లేనియాలి-యేలాగో యికచాలు।ఏలా।౧।
నేతితోన దప్పి-నీగనేరివశము
భూతలాధినేత-పోలగాను జూడ।ఏలా।౨।
తాపశాంతియగు నె-భూపభూషణముల
కోపమూను-మాని-గొడుగిమ్ము వేగా।ఏలా।౩।

## 17. కాపిరాగము - ఆదితాళం.

సత్యకీర్తి.—వ్యసనాము చాలా-ఆయెను-మదినెటుల
సహింతు-నీ వియోగము-భరింపగ-సాధ్యము నాకు
పాపిదైవా-మిాగతిని-చేసె నన్ను అకటా
బ్రహ్మవ్రాత-కాదనంగ-యేరికైనా సాధ్యము
నే నోపజాలను-ఈభూరి చింతను।వ్య।౧।

## 18. ఝంఝూటిరాగం - రూపకతాళం.

చంద్రమతి.—ప్రాణనాథా పోలునె-యీపరితాప మికవలదూ
రాణమీర రాజితెగా-రమణనీ యశోమితను।ప్రా।౧।
సత్యశీలసంపదలా-సరణి నీలా।ప్రా।౨।

## 19. శంకరాభరణ రాగము - ఆదితాళము.

లోహితుడు.—ఇకనిలువా దేహమునను
బలమాయె-బలము లేమ్మా-బలమాయె।వల్లవి।
మాటాడగ శక్తియు లేదు-చూడావె తారి యెడలు
బలమాయె-బలమాయె-బలమాయె।౧।
అతిశయామాగనూదయా గాంచుమారయా

## 28. బ్యాండు రాగము - త్రిశ్రగతి తాళము.

వీరబాహు.—వడిగనడు-వడిగనడు-వడిగ వెడలుమా।వడి।పల్లవి।
వుడమువిడు-వీడు విడు-కాడుగని మనుమా
మాదలనూ కూడగనూ-నేడు పొందలుగాఁయిడుమా
వడిగనడు-వడిగనడు-వడిగ వెడలుమా।౧।

హరిశ్చంద్ర.—దాసుడైతినే-కాటి దాసుడైతినే।పల్లవి।
దోసము-లెన్నో చేశితి దాసుడైతినే-కాటి దాసుడైతినే।౧।

వీరబాహు.—ముంతయుగో-గంతయుగో-ముందునడువుమా
ముంతమున-గొంతుకాను-కూర్చితనియుమా।యిడుమా।౨।

హరిశ్చంద్ర.—వాసరపతి వంశమునా-వాసిగాంచినవాడనూ
దోసము లెన్నో చేశితి-దాసుడైతినే।కాటిదాసు।౨।

వీరబాహు.—కేలుబవల్-నిద్రగాది-నీవు నిలువుమా
కూలివాడా పాలుమాలి-కుందుపడకుమా
ఇడుమా వడిగనడూ-వడిగనడూ-వడిగ వెడలుమా।౩।

హరిశ్చంద్ర.—కానుకునై-కాంతనునే-గానపెట్టితె-బానిసె
దోసము-లెన్నో చేసితి దాసుడైతినే-కాటి దాసుడైతినే।౩।

## 29. శంకరాభరణ రాగం - ఏకతాళము.

1 బాలుడు.—అనుదామా-మేమాడురామా-మే-మాడూదమా
ఆటలిటులాడి-పాటలిటుపాడి
నీటువిూర-నీడను-కాటిలోనకూడి।ఆడు।౧।

2 బాలుడు.—చెట్టులనుయెక్కి-గుట్టలనుద్రొక్కి
కట్టువిూర్పుబగలులు-కాలదన్ని పారి।ఆడు।౨।

3 బాలుడు.—గిల్లిదండలాటా-చెల్లినిటచూడా
కల్లగాదు పోదిని-కాలు నూదికొట్టి।ఆడు।౩।

### 33. పీలురాగము - చాపు తాళము.

హంసనారి.—అయ్యో-యిటులోహితా-వదలుచు నీవెటుపోయితె
బాసితె-న చిన్నిబాలుడ-నీవు బాసిపోయితె
ఈ దైవమాయా-పోయగంబు వదలుచు నీవెటుపోయితె॥అ॥౧॥
క్రోధితి-నాడట-బాలుడ నిన్ను బాసిపోయితె
భామిని-నిల్పి-జాలి-బాలా-వదలుచు నీవెటుపోయితె॥అయ్యో॥౨॥
లేవరా లోహితా-యీరీతి నన్ను-బాసిపోయితె
దైవము నాపై-క్రూరమూని-వదలుచు నీవెటుపోయితె॥అ॥౩॥

### 34. మాండ్ రాగము - చాపు తాళము.

హంసనారి.—విచారసాగరంబునా-విరించి ముంచివాననూ॥వి॥
కైతవ-ముని తాపసి-కాంతునిబాయ జేసెనా
సుతునిబాపి-చింతలో-విరించి ముంచినాననూ॥వి॥౧॥
బాలువియోగ-మేగతి-జాలుదుబాయ నీధరా
శోకలవార్ధి క్రోయుచు-విరించి ముంచినా నను॥వి॥౨॥

### 35. మాండ్ రాగము - చాపు తాళము.

హంసనారి —అయ్యో తండ్రి-పోయితె॥అ-అ॥
నీముద్దుమోము-నేనెటుగాంచుచు॥పల్లవి॥
నేనెటు నిల్తును-భూమిపై
రావయ్య లోహిత-రహినాడుచూ
రాజీవలోచనా-రా-రా॥౧॥

### 36. పూర్వీకల్యాణి - ఆదితాళం.

హంసనారి.—శ్రీశివా-చిరుతను-చిచ్చున చేర్తు॥శ్రీ॥
చిన్నిబాలుని దయలేక-చిచ్చున కలిపివైచి చనద॥శ్రీ॥
దయవదలి ముద్దుశిశువును నాలోహితు
ఏలాగు-కీలిని-కాలాగ-నిడెదాను॥శ్రీ॥౧॥

